తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
23 ఫిబ్రవరి 2024
పేజీలు : 08

# సామాజిక సేవరంగంలో మహిళలదే కీలకపాత్ర

## స్వయం సహకార సంఘాలు బలోపేతం కావాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (జనం సాక్షి) :**
సామాజిక సేవా రంగాల్లో మహిళా సంఘాల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వయం సహాయక సంఘాల బలోపేతానికై సి ఆర్ పిల వ్యూహంపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. వికారాబాద్ జిల్లాలోని దోమ, వికారాబాద్, దారుర్, మర్పల్లి, మోమినిపేట్ మండలాల్లో పలు జిల్లాలకు సంబంధించిన సి ఆర్ పి లు రెండు వారాలపాటు వివిధ గ్రామాల్లో సందర్శించి స్వయం సహాయక సంఘాల బలోపేతానికై శిక్షణలు నిర్వహించారు.

➤ మెయిన్‌లో..







## ప్రజలకు కమ్యూనిటీ హాల్ అందుబాటులో తేవాలి

**చంపాపేట్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి):** ప్రజల అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం జరగాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి అన్నారు. సైదాబాద్ ఎల్ సి హెచ్ చిన్న కాలని లో నిర్మాణం జరుగుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను కార్పొరేటర్ శ్రీమతి అరుణ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికుల విజ్ఞప్తి మేరకు నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టర్ కు కొన్ని సూచనలు చేశారు. నిర్మాణానికి అడ్డుగా ఉన్న కరంట్ పోల్ వైర్లను ఎవరికి ఇబ్బంది కలగకుండా ప్రక్కకు జరపాలని ఎలక్ట్రిసిటీ లైన్ మెన్ లక్ష్మి నారాయణను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అనిల్, శశి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి అర్చకులకు రాజకీయ గ్రహణం!!

- బ్రహ్మోత్సవాల్లో బట్టబయలు
- సీఎం కార్యక్రమానికి ఆహ్వానించి అవమానించిన వైనం
- ఆలయ శాశ్విత అర్చకుల ఎంపికపై విభేదాలు
- పూజారికి జరిగిన అవమానంపై సర్వత్ర చర్చ

4



## రైతు సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

- రైతులకు కరెంటు కష్టాల నుంచి విముక్తి కల్పిస్తాం
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి ఫిబ్రవరి 22(జనంసాక్షి):** రైతు సంక్షేమమే పరమావధిగా భావించి ప్రభుత్వం కరెంటు సమస్యలను పరిష్కరిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ రెవెన్యూ పరిధిలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు తలకొండపల్లి తహసిల్దార్ నాగార్జునతో కలిసి ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతన్నల కరెంటు సమస్యలను తీర్చాలని ఉద్దేశంతో నూతన సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో నూతన సబ్ స్టేషన్ (33/12 కె.వి)నిర్మాణం వలన నాణ్యమైన కరెంటుతో పాటు రైతన్నల కష్టాలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున,ఎస్సై శ్రీకాంత్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,సీనియర్ నాయకులు డేవిడ్,ఏఎంసీ డైరెక్టర్ అజీమ్,మండల మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రాజేందర్ నాయక్, జూలపల్లి శ్రీనివాస్, లింగం కుమార్, నాని, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## చిలుకానగర్ డివిజన్‌కి 6 కోట్ల వ్యయంతో భారీ పైపులైన్

**చిలుకానగర్ :** డివిజన్ ప్రజలకు జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి గుడ్ న్యూస్ తెలిపారు. చిలుకానగర్ వివేకానంద విగ్రహం నుంచి కావేరినగర్ కల్వర్ట్ వరకు రూ. 6 కోట్ల వ్యయంతో భారీ పైప్ లైన్ నిర్మించేందుకు పరిపాలన అనుమతికి జీహెచ్ఎంసీ లాస్ట్ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపినట్లుగా పేర్కొంది. దీంతో ఇక చిలుకానగర్ డివిజన్ లో దశాబ్దాలుగా ఉన్న సమస్య తీరనుంది.

## రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉద్యోగి మృతి



**బోడుప్పల్, జనంసాక్షి :** రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉద్యోగి మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నక్క సందీప్ (32) శుక్రవారం రాత్రి తన బైక్ పై వస్తుండగా పీర్జాదిగూడ రోడ్డు వద్ద అదుపు తప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ గోవింద రెడ్డి తెలిపారు.

## సీసీఐ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- తాండూర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి
- సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీకి వినతి
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్

4



# టివివిపి ఆద్వర్యంలో స్కూల్ విద్యార్థుల కంటి స్క్రీనింగ్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న కంటి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని తెలంగాణ వైద్య విధానపరిషత్ కమిషనర్ డాక్టర్ డాక్టర్ జె.అజయ్ కుమార్ శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ పరిధి ఏరియా ఆసుపత్రి లో పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య విధాన పరిషత్ కమిషనర్ కమీషనర్ మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ ఆద్వర్యంలో ఆర్.బి.ఎస్.కె కంటి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని తెలుసుకుని తాను పరిశీలనకు వచ్చానని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తమ వైద్య సిబ్బంది మరియు విద్యార్థులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో స్క్రీనింగ్ లక్ష్యం 1149గా ఉందని, శనివారం వరకు పాఠశాల పిల్లలకు 419 స్క్రీనింగ్‌లు పూర్తయ్యాయని కమిషనర్ వివరించారు. మిగిలిన 215 కంటి స్క్రీనింగ్ వైద్య శిబిరాలను మార్చి 3వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని కొండాపూర్ ఏరియా



ఆసుపత్రి సూపరింటెంట్ అనురాగిణి రెడ్డి ఈ సందర్భంగా మీడియాకు తెలియజేశారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విశిష్ట సేవలను అందించిన డాక్టర్ లక్కి, ఏఎన్ఎం లకు, శానిటరీ వర్కర్లలందరికీ మరియు ఆయా విభాగాలలో పనిచేసిన వారికి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఉత్తమ సేవల అవార్డులను అందించారు.



## వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా

### కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి22(జనం సాక్షి) :** 18వ వార్డు ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉండి వారి సమస్యలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్ ప్రతినిధి కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ వార్డు ఓం నగర్ కాలనీ నుండి సాయి ద్వారకమై కాలనీ మీదుగా ధాత్రి కాలని వరకు సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు.



## అల్వాల్‌లో చికెన్, కోడిగుడ్లు

# వినియోగంపై అవగాహన కార్యక్రమం

**అల్వాల్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) :** అల్వాల్ పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహం కూడలిలో శనివారం అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్, వెంకటేశ్వర హైచరిస్ ఆధ్వర్యంలో చికెన్ అండ్ ఎగ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు చికెన్, కోడిగుడ్లు వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు ఉడకబెట్టిన గుడ్లు, చికెన్ వంటకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని కోళ్ల ఫారాల్లో బర్డ్ ఫ్లూ గురించి వదంతులు వ్యాపించడం వల్ల ప్రజలు చికెన్, కోడిగుడ్లు తినడానికి భయపడుతున్నారని, నిజానికి ఉడకబెట్టిన కోడిగుడ్లు, పూర్తిగా వండిన చికెన్ తినడం ద్వారా ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని స్పష్టం చేశారు. పైగా, ఇవి మంచి ప్రోటీన్ సమృద్ధిగా అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయని వైద్య నిపుణులు శాస్త్రీయంగా నిరూపించారని తెలిపారు. కరోనా కాలంలో కూడా ఈ విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థలు స్పష్టం చేశాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎస్. నరేందర్ రెడ్డి, యాదవ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మహేష్, పిరాజుద్దీన్, మహిపాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, బలవంత రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి స్థల పరిశీలన

**చేవెళ్ల, ఫిబ్రవరి 22 (జనంసాక్షి)** చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించడానికి స్థలాన్ని ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏలుగంటి మధుసూదన్ రెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. హౌసింగ్ శాఖ ద్వారా ఈ నిర్మాణాలను చేపడుతున్నారని ఈ మోడల్ హౌస్ మాదిరిగానే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేల చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హిమ బిందు, ఎమ్మార్వో కృష్ణయ్య, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

## మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి



- మార్చి 8న లోక్ అదాలత్ నిర్వహణ
- ఆమనగల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి స్వరూప కాటం

**తలకొండపల్లి (జనంసాక్షి):** రాజీమార్గంతో కేసులను త్వరగా పరిష్కరించు కోవచ్చని,మార్చి 8,న నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి స్వరూప కాటం సూచించారు. లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి శనివారం ఆపనగల్ కోర్టులో పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేషనల్ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించాలని కోరారు.పోలీస్ స్టేషన్ వారిగా తమ పెండింగ్ కేసుల లక్ష్యాన్ని చేరుకోవాలని ఆమె అన్నారు.బాధితులు పెద్ద సంఖ్యలో లోక్ అదాలత్,కు హాజరై సమస్యలను రాజీమార్గం లో పరిష్కరించుకొని పోలీస్ కేసుల నుండి విముక్తి పొందాలని తెలిపారు.కక్షిదారులు రాజీకొరకు లోకాదాలత్,ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో ఏపీపీ బి.కార్తీక్, ఆమనగల్ సీఐ బి.ప్రమోద్ కుమార్,కడ్తాల్ సీఐ శివప్రసాద్,మాడ్గుల్ సిఐ వేణుగోపాల్,ఆమనగల్ ఎస్సై వెంకటేష్ యాదవ్,కడ్తాల్ ఎస్సై శివశంకర వరప్రసాద్ యాదవ్,తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్,ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బద్యా నాయక్,కోర్ట్ సిబ్బంది,కోర్ట్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



## చిత్రపురి కాలనీ సమస్యలపై మాజీ వైస్ చైర్మన్‌ను కలిసిన కాలనీవాసులు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి22(జనంసాక్షి) :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో పలు సమస్యల పై మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి ని కలిసిన కాలనీవాసులు. శనివారం కాలనీ వాసులు విద్యుత్ సమస్యలు అలాగే మంచినీటి సరఫరా లో తీవ్ర జాప్యం జరుగుతుందని ముందు ముందు ఎండ తీవ్రతతో మంచినీటి సమస్య తలెత్తకుండా సరిపడా మంచినీటి ట్యాంకర్ల ను సప్లై



చేసేలా చూడాలని చిత్రపురి కాలనీకి ప్రహరీ ఏర్పాటు చేసే విధంగా చొరవ చూపాలని మాజీ వైస్ చైర్మన్న్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు, మంచినీటి సమస్యలను ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లానని, మరోమారు వారితో చర్చించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ భాజపా అధ్యక్షుడు బి.రవి కాంత్ రెడ్డి, చిలుకూరి బీరప్ప, రాజేష్ చిత్రపురి కాలనీ రాజా, శ్రీనివాస్ , కేశవ రెడ్డి , మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి సమగ్ర అభివృద్దే తన అంతిమ ధ్యేయం





## రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** నియోజకవర్గ సమగ్ర అభివృద్దే తన ప్రధాన ధ్యేయమని, ప్రజల నమ్మకాన్ని పెట్టుబడిగా పెట్టి తాను విజయం సాధించానని... కడవరకు వారి శ్రేయస్సు కోసం పరితపిస్తానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని ఆయా ప్రాంతాలలో 83.80 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్ల ఏర్పాటుకు సంబంధించిన కార్యక్రమాలలో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పలు శంకుస్థాపనలు గావించారు. గచ్చిబౌలి డివిజన్ పరిధి గుల్మోహర్ పార్క్ కాలనీ, నేతాజీ నగర్, గోపాలపల్లి విలేజ్ సిపిఆర్ బెల్లా విస్టానుండి నల్లగండ్ల ప్రధాన రహదారి వరకు 83.80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్ల నిర్మాణపు పనులకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి గాంధీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుండి శేరిలింగంపల్లి ప్రజలు తనను ఎంతో ఆదరాభిమానాలతో ఆశీర్వదిస్తూ వస్తున్నారని, శేరిలింగంపల్లి ప్రజలంటే తన సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తా నని, అందుకే ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎన్ని నిధులనైనా తెప్పించి అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తానని అరికెపూడి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న కోట్ల రూపాయల నిధులతో నూతనంగా రోడ్లు, మౌలిక సదుపాయాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నా మని తెలిపారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ పరిధిలోని ఆయా కాలనీల అభివృద్దే ధ్యేయంగా అనేక కార్యక్రమాలను కొనసాగిస్తున్నా మని, ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అరికపూడి వివరించారు.

మాదాపూర్ డివిజన్ గోకుల్ ఫ్లాట్స్ కాలనీ 48.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, గుమ్మడి శ్రీనివాస్, సాంబయ్య, పూర్ణ, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

# గురుకులాల పోటీ పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

- క్రమశిక్షణతో చదివి గురుకులాలలో సీటు సంపాదించాలని విద్యార్థులకు సూచన
- పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేసిన తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య



**తలకొండపల్లి ఫిబ్రవరి 22(జనంసాక్షి):** విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య అన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలో స్వేరో సర్కిల్ కమాండర్ పెరుమండ్ల సురేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనంలో గురుకులాల పోటీ పరీక్షలు వ్రాసే విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ నిర్వహిస్తున్నారు.ఈ ఉచిత కోచింగ్ సెంటర్,ను శనివారం సందర్శించిన మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య 5,వ తరగతి గురుకులాల పోటీ పరీక్షలు వ్రాసే 67 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడులను,పెన్నులు,పెన్సిళ్లను కోచింగ్ నిర్వాహకులు సురేష్ తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు చిన్నతనం నుంచే లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడానికి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు.ఆదివారం ప్రభుత్వం నిర్వహించే గురుకులాల పరీక్షలను విద్యార్థులు నిర్భయంగా వ్రాసి సీటును పొందాలని విద్యార్థులకు సూచించారు.గత 6 సం"లుగా ఎలాంటి లాభా పేక్ష లేకుండా ఉచితంగా కోచింగ్ సెంటర్ ను నిర్వహిస్తున్న సురేష్,ను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్వేరో సర్కిల్ కమాండర్ పెరుమండ్ల సురేష్,మాజీ వార్డు సభ్యులు శ్రీను, ఇంద్రయ్య, యాదయ్య, లింగం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కెమికల్, పెట్రోకెమికల్ పరిశ్రమలలో ప్రమాదాలు తగ్గించేందుకు చర్యలు

- రాజగోపాలరావు డైరెక్టర్ అఫ్ ప్యాక్టరీస్
- చర్లపల్లి సిపెట్‌లో భద్రతపై రెండు రోజులు శిక్షణ తరగతులు

**కాప్రా ఫిబ్రవరి 22 (జనం సాక్షి) :** కెమికల్ పెట్రొ కెమికల్ పరిశ్రమలలో ప్రమాదాలను నివారించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నయని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ అఫ్ ప్యాక్టరీస్ బి.రాజగోపాలరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డిపార్ట్మెంట్ అఫ్ కెమికల్ పెట్రొ కెమికల్ అధ్వర్యంలో చర్లపల్లి పారిశ్రామికవాడలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెంట్రల్ ఇనిస్ట్యూషన్ అఫ్ పెట్రొ కెమికల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ(సిపెట్)లో మేజర్ కెమికల్, పెట్రొ కెమికల్ పరిశ్రమలకు భద్రతపై శుక్రవారం, శనివారం రెండు రోజులపాటు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్క్ డ్రగ్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రోజరాణి, సిపెట్ హెడ్ ఆఫీస్ డైరెక్టర్ విశాల్ వర్మలతో కలసి రాజగోపాలరావు పాల్గొని ప్రసంగించారు. కెమికల్, పెట్రొ కెమికల్ మేజర్ పరిశ్రమలలో ప్రమాదాలను తగ్గించేందుకు దేశవ్యాప్తంగా ఐదు సంవ్సరాలలో 48 భద్రత సెమినార్లు నిర్వహిస్తునట్టు తెలిపారు. సిపెట్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన భద్రత సెమినార్లో బిఐసిటీ, ఎన్ఎఫ్‌సి హెచ్‌సియు, టీజీపీ సీబీ, అరబిందోఫార్మా, హెటెరో గ్రూప్ వంటి 64 మేజర్ పరిశ్రమలకు చెందిన 134 మంది ప్రతినిదులు పాల్గొన్నారు. ప్రమాదాలను తగ్గించేందుకు నిపునులైన ప్రొఫెసర్లు వివరించారు. ఈకార్యక్రమంలో సిపెట్ చీప్ మ్యానేజర్ కిరణ్ కుమార్, బిజయ కుమార్ సిపెట్ సిబ్బంది, వివిధ పరిశ్రమల ప్రతినిదులు పాల్గొన్నారు.



## ఘనంగా ఓల్డ్ ఆల్వాల్‌లో ముత్యాలమ్మ గుడి వార్షికోత్సవ ఉత్సవాలు



**అల్వాల్, ఫిబ్రవరి 22(జనం సాక్షి):** ఓల్డ్ ఆల్వాల్ సూర్య నగర్ ఫేస్-2 లోని ముత్యాలమ్మ గుడి 18వ వార్షికోత్సవ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ నిర్వహకులు హనుమంతరావు, రాజేష్, పల్లవి రెడ్డి, స్థానిక నాయకులు చిట్టిబాబు, సురేందర్ రెడ్డి, రాజు సహా భక్తులు పాల్గొన్నారు.




## కట్ట మైసమ్మ ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా మ్యాకల మహేందర్ యాదవ్

**శామీర్ పేట (జనం సాక్షి) :** శామీర్ పేట్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయ నూతన కమిటిని శనివారం ఎన్నుకున్నారు. శామీర్ పేట్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ గా మ్యాకల మహేందర్ యాదవ్, వైస్ ఛైర్మన్ లుగా వల్లపు ఎల్లం, ఇర్రి వెంకట్ రెడ్డి, కోశాధికారిగా బోయిని రాజు, జనరల్ సెక్రటరిగా బత్తిని రాంచందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులుగా దొంతరబోయిన మహేష్, నీరుడి మధు, వాలసమరి శేఖర్, బట్టు మచేందర్, మాదాసు శ్రీకాంత్, పడకంటి వెంకటేష్ చారి, కుమ్మరి వెంకటేష్, బాలేకర్ సాయి, గజ్వెల్లి శ్రీరాములు, బొనుగుల పరమేష్, సోగడి చిన్న రమేష్‌లు ఎన్నికయ్యారు.

## ప్రతి శనివారం ప్రాపర్టీ టాక్స్ సమస్యల పరిష్కారానికి అవకాశం



**అల్వాల్, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** జిహెచ్ఎంసి అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రతి శనివారం ప్రాపర్టీ టాక్స్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. మార్చి 2, 9, 16, 23, 30 తేదీల్లో అనగా ప్రతి శనివారం, అధికారుల సహాయంతో ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, సూపరిండెంట్ స్వామి, నారాయణతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విహారయాత్రలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు



**బొంరాస్ పేట,ఫిబ్రవరి 22 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు విద్యా విహారయాత్రలో భాగంగా శనివారం హైదరాబాదులోని గోల్కొండ కోటను సందర్శించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిలాల్ ,పాఠశాల ఉపాధ్యాయులు బకారం మల్లయ్య, బకరం చంద్రశేఖర్, అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రతీ అర్హునికి ఇందిరమ్మ ఇల్లు అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

- మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్




**శామీర్ పేట (జనం సాక్షి) :** కేశవరం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. మేడ్చల్ నియోజవర్గం ఇంచార్జ్ తోట కూర వజ్రేష్ యాదవ్ సహకారంతో మూడు చింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి కేశవరం గ్రామానికి 101 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని గూడు లేని ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు అధికారులు సూచనలు సలహాలు పాటించి ఇండ్లు నిర్మించుకోవాలని ఇండ్లు పెద్దగా నిర్మించి అప్పుల పాలు కావద్దని అతి తొందరగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిపిఓ సాంబశివ రావు, హౌసింగ్ పీడీ మూర్తి, డిఈఈ భగవంత రావు, పంచాయతీ సెక్రెటరీ గౌతమి, మాజీ ఎంపిటిసి హనుమంత రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ యూసుఫ్, మల్లేష్ యాదవ్, రామస్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోలేపల్లి ఎల్లమ్మ సన్నిధిలో ఘనంగా రథోత్సవ కార్యక్రమం



**బొంరాస్ పేట, ఫిబ్రవరి 22 (జనం సాక్షి):** దుద్యాల మండలం పోలేపల్లి గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం అమ్మవారి ఆలయం చుట్టూ రథోత్సవాన్ని ఉత్సాహంగా భక్తులు లాగారు. రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందు కు భక్తులు వేలాదిగా తరలివచ్చారు.సిడే నూతన రథాన్ని పోలేపల్లికి చెందిన వెంకటేష్ రూ. 6.5 లక్షల వ్యయంతో తయారు చేయించారు.ఈనెల 24 వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జయరాములు, ఈవో రాజేందర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**మల్కాజిగిరి,ఫిబ్రవరి22(జనంసాక్షి)** ఇంట్లో కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఇంటి నుంచి మహిళ వెళ్లిపోయిన సంఘటన నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.



సి ఐ సందీప్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం. వినాయక నగర్ లో నివాసముంటున్న స్రవంతి(25) 2017లో మంచిర్యాలలో నివాసం ఉటున్న రాజుతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. భర్తతో గొడవపడి సెప్టెంబర్ 2024లో పుట్టింటికి వచ్చింది. అప్పటినుండి తల్లి దండ్రులతోనే ఉంటున్న స్రవంతి ఈనెల 4న తన పిల్లలను వదిలి ఇంట్లో వదిలి తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది. ఆ రోజు నుండి స్నేహితులు బంధువుల దగ్గర వెతికిన ప్రయోజనం లేకపోవడంతో స్రవంతి తండ్రి సోమయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం రాజగోపుర ప్రతిష్ట మహోత్సవం



**అల్వాల్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) :** పాత అల్వాల్‌లోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో రాజ గోపుర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఫిబ్రవరి 23 ఆదివారం నుండి ఫిబ్రవరి 26 బుధవారం వరకు జరగనున్నట్లు ఆలయ ట్రస్ట్ మరియు అర్చకులు తెలిపారు. చారిత్రాత్మకంగా సుమారు 400 సంవత్సరాల క్రితం నిర్మితమైన ఈ దేవాలయంలో అభివృద్ధి కార్యక్ర మాల భాగంగా వైభవోపేతంగా మహా రాజగోపురం నిర్మించబడింది. దీని ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవాన్ని శ్రీ దండి చిన్న రామానుజ జీయర్ స్వామి కరకమలాలచే నిర్వహించనున్నారు. అల్వాల్ ప్రాంత భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ 6వ వార్షికోత్సవం గ్రాడ్యుయేషన్ డే





- **6వ వార్షికోత్సవం గ్రాడ్యుయేషన్ డే వేడుకలో, స్కూల్ కరస్పాండెంట్ చంద్రకాంత్ రెడ్డి ,ప్రిన్సిపల్ అర్చన రెడ్డి**

**బోడుప్పల్-జనంసాక్షి :** ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే అనేది పిల్లల విద్యా ప్రమాణంలో ఒక కీలకమైన మైలురాయిని సూచిస్తుందని సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ కరస్పాండెంట్ చంద్రకాంత్ రెడ్డి అన్నారు. శనివారం సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ 6వ వార్షికోత్సవం సందర్భంగా పిల్లల గ్రాడ్యుయేషన్ డే ను యాజమాన్యం స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను, పిల్లలను ఉద్దేశించి చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుక అనేది ఒక వేడుక, ఇది పిల్లలు నేర్చుకొని బాధ్యతను స్వీకరించే సామర్థ్యాన్ని సూచిస్తుందని తెలిపారు. గత సంవత్సరంలో పిల్లలు ఏమి నేర్చుకున్నారో వ్యక్తపరిచే కార్యక్రమం అని చిన్ననాటి నుండే స్టేజిపై మాట్లాడే అలవాటును అలవర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అర్చన రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కవిత రెడ్డి,టీచర్లు లావణ్య, రజిని,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### శివానామస్మరణతో శ్రీశైలం యాత్ర

## బయలుదేరిన శివ స్వాములు



**పెద్దెముల్ ఫిబ్రవరి 22(జనం సాక్షి) :** శివానామస్మరణతో శ్రీశైలం యాత్రకు బయలుదేరిన నర్సాపూర్ గ్రామ శివ స్వాములు. 41 రోజులుగా నర్సాపూర్ గ్రామంలో శివ స్వాములు ఎంతో భక్తి శ్రద్దలతో వారు మండలం కాల దిక్షను పూర్తి చేసుకొని గ్రామంలోని హనుమాన్ మందిర్ ఆలయంలో శనివారం రాజు గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుమూడీలు కట్టుకొని, శివపార్వ తుల పల్లకి గ్రామంలో వీధుల గుండా తిరుగుతూ శివనామ స్మరణతో శివ స్వాములు వారి కుటుంబ సభ్యులు మరియు బంధువులు, భక్తులు ఓం నమశ్శివాయ అనే నామం తో కీర్తనలు చేసుకుంటూ శివ స్వాముల యాత్ర కు తరలివెళ్లారు,అనంతరం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి వీరేశం గత 20,సంవత్సరాలుగా శివ స్వాములకు అలాగే గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకు శివ స్వాములు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మైపాల్ రెడ్డి. ఉప్పరి రవీందర్. వెంకట్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరాం చిత్రపటానికి క్షీరాభిషేకం

తాండూరు ఫిబ్రవరి 22( జనం సాక్షి) గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడంలో ఆర్ఎంపిలు కీలకపాత్ర పోషిస్తున్నారని మాజీ కౌన్సిలర్ సోమశేఖర్ పేర్కొన్నారు. ఆర్ఎంపీ డాక్టర్ల న్యాయమైన సమస్యలను పరిష్కారం కోసం ప్రొఫెసర్ కోదండరాం ప్రభుత్వంతో మాట్లాడిన సందర్భంగా శుక్రవారం రాత్రి తాండూరు పట్టణం ఇంద్రనగర్ లోని ఆర్ఎంపి డాక్టర్ ల సమక్షంలో ప్రొఫెసర్ కోదండరాం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సోమశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక వైద్యం అందించడంలో ఆర్ఎంపి మరియు పి.ఎం.పి ల వైద్యం కీలక పాత్ర పోషించారని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నిక మానిఫెస్ట్ లో ఆర్ఎంపి, పిఎంపిల సమస్య పరిస్కారం ఇస్తామని ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి యూనియన్ ప్రసిడెంట్. పవన్ కుమార్, కార్యదశి. పాషా మరియు అతిథిగా టీజేఎస్ పార్టీ తాండూర్ ఇంచార్జ మరియు మాజీ కౌన్సిలర్ సోమశేఖర్ , ఆర్ఎంపి మరియు పిఎంపి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### 10 లక్షల ఎంపీ నిధులతో మోరంగపల్లిలో సిసి రోడ్లు ప్రారంభం

**మోమిన్ పేట ఫిబ్రవరి 22 (జనం సాక్షి) :** వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోనీ మోమిన్ పెట్ మండలం మోరంగపల్లి గ్రామంలో, భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిలి సహకారంతో 10 లక్షల నిధులులి మంజూరుతో సిసి రోడ్లు ప్రారంభించినలి, భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబర్ జిల్లా బిజెపి కోఆర్డినేటర్ వద్ల నందు ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు భుజంగ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, బూత్ అధ్యక్షులు మహేందర్, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదు

### పశువైద్యశాలను తనిఖీ చేసిన జిల్లా పశువైద్యాధికారి సదానందం

**నవాబుపేట ఫిబ్రవరి 22( జనం సాక్షి) :** నవాబుపేట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మూగజీవాలకు పశువైద్యాధికారులు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా పశువైద్యాధికారి సదానందం పేర్కొన్నారు శనివారం నవాబుపేట మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామం లో ని పశువైద్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల అలసత్వం వహిస్తే ఎంతటి ఉద్యోగి అయినా సహించేది లేదని వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు పశువులకు మూగజీవాలకు సకాలంలో కృత్రిమ గర్భ నిరోధక టీకాలు గాలికొంటు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు పశు వైద్యశాలలో పలు రికార్డులను తనిఖీ చేశారు పశు వ్యాధులు చూపకుండా ముందు జాగ్రత్త చర్యగా రైతులు తమ మూగజీవాలను ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స చేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీ ప్రియ పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ స్వర్ణ పోచమ్మ, ఎల్లమ్మ, మల్లన్న దేవాలయ ప్రారంభోత్సవం

### సువర్ణ యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**హయత్ నగర్, ఫిబ్రవరి 22 జనం సాక్షి :** సరూర్నగర్ లోని పోచమ్మ బస్తి, చెరుకు తోట కాలనీ లో శ్రీ స్వర్ణ పోచమ్మ, ఎల్లమ్మ, మల్లన్న దేవాలయ ప్రారంభోత్సవం 23 ఫిబ్రవరి ఉదయం 7 గంటల 55 నిమిషాలకు సుముహూర్తాన ప్రారంభం కానున్నదని ఆలయ చైర్మన్ కప్పెర కృష్ణారావు, వైస్ చైర్మన్ సుందరగిరి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరూర్నగర్ చెరుకు తోట కాలనీలో పోచమ్మ బస్తి వద్ద నిర్మించబడుతున్న ఈ ఆలయం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని కోరిన కోరికలు నెరవేరుతాయని, దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు అన్నారు. సకల పంటలు పండి అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ ముక్కోటి దేవతలను శరణు వేడుతూ అంతా మంచి జరగాలని ఈ సందర్భంగా వారు అన్నారు.

## కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**ఉప్పల్ ఫిబ్రవరి 22 ( జనం సాక్షి):** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలా నికి చెందిన 116 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ చెక్కులను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సంద ర్భంగా ఇచ్చిన హామీల ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు అవుతుంది అని అన్నారు. రాబోవు లబ్ధిదారులకు ఐన తులం బంగారం ఇవ్వాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులతో పాటు యంఆర్ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర కులగణన సర్వేను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు బాలలక్ష్మి

**కీసర , ఫిబ్రవరి 22(జనం సాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కులగణన సర్వేలో మిగిలి పోయిన కుటుంబాల వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించినందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కుటుంబం వినియోగించుకోవాలని శనివారం రోజున నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఎన్యూమరెటర్స్ తో నిర్వహించిన సమావేశంలో బిసి కమిషన్ సభ్యులు బాలాలక్ష్మి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదట తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టిందని ఇంకా కొన్ని కుటుంబాలు సర్వేలో మిగిలిపోయినందున బిసి కమిషన్ తరపున కూడా వారికి అవగాహన కల్పించి పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కుల సంఘాలు పాల్గొని సర్వే పూర్తి చేయుటకు పర్యటిస్తున్నట్లు తెలియజేసారు. సమావేశం అనంతరం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ కాలనీ లో సర్వేలో వివరాలు ఇవ్వటానికి నిరాకరించిన కుటుంబం ఇంటికి వెల్లి సర్వేపై వారికి ఉన్న అనుమానాలు తొలగించి, వారి నుండి సర్వే వివరాలు తీసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఝాన్సీ , మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్ , మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సూర్వి శ్రీనివాస్ గౌడ్, సురేష్ ఎన్యుమరేటర్స్ పాల్గొన్నారు.



# అమ్మవారి అర్చకులకు రాజకీయ గ్రహణం!!

- బ్రహ్మోత్సవాల్లో బట్టబయలు
- సీఎం కార్యక్రమానికి ఆహ్వానించి అవమానించిన వైనం
- ఆలయ శాశ్వత అర్చకుల ఎంపికపై విభేదాలు
- పూజారికి జరిగిన అవమానంపై సర్వత్ర చర్చ



**వికారాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** ఎంతో పేరు ప్రఖ్యాతిగాంచిన పోలేపల్లి రేణుక ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో రాజకీయం జోక్యం రచ్చకెక్కింది. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో పూజా నిర్వహణపై రాజకీయం చేశారు. పూజ నిర్వహణ కోసం అర్చకుడిని పిలిచి దారుణం గా అవమానించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మ వారికి సీఎం పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. సీఎం రాక పూజ నిర్వహణపై రాజకీయ రచ్చ రొచ్చును దూరం చేయడానికి దేవాదాయ శాఖ అధికారులు చేసిన ప్రయత్నం బెడిసి కొట్టింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా అర్చకుడికి అవమానం. రాజకీయ జోక్యం పై సర్వత్ర చర్చ జరుగుతుంది వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం పోలేపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ వారి ఆలయంలో ఉచిత సేవలు అందిస్తున్న అర్చకులు మహేష్ కు అవమానం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టు వస్త్రాలు సమర్పించడానికి వచ్చే కార్యక్రమంలో ఈ సంఘటన వెలుగు లోకి వచ్చింది. గత 11 సంవత్సరాలుగా హాకింపేట గ్రామానికి చెందిన మహేష్ అర్చకులు పోలేపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఉచిత సేవలు అందిస్తున్నారు. ఆనవాయితీ ప్రకారం బోయ వర్గానికి చెందిన వారితో పాటు ప్రధాన కార్యక్రమాల్లో అర్చకులు మహేష్ పాల్గొనే కార్యక్రమం జరుగుతుంది. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి పోలేపల్లి గ్రామానికి వచ్చారు. శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కారణంగా అర్చకుడు మహేష్ కు రాష్ట్ర దేవాదాయ శాఖ నుంచి ఆహ్వానం వచ్చింది. దీనిపై స్థానికంగా ఉన్న రాజకీయ నాయకులు రచ్చ చేశారు. ఇంతకాలంగా ఉచిత సేవలు అందిస్తున్న అర్చకుడు మహేష్ ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఎలాంటి పూజాది కార్యక్రమాలు నిర్వహించవద్దని హుకుం జారీ చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ పోలేపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ మేనేజర్ ఇన్చార్జి ఈవో రాజేందర్ రెడ్డి పై ఒత్తిడి తెచ్చి పూజ కార్యక్రమాలు నిర్వహించకుండా అడ్డుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న కారణంగా అర్చకుల పై రాజకీయ రచ్చ జరిగి చర్చ జరగడంతో విధిలేని పరిస్థితిలో హైదరాబాదులోని పెద్దమ్మ గుడి కర్మాన్ఘాట్ ఆంజనేయస్వామి దేవాలయాల్లో పనిచేస్తున్న ప్రధాన అర్చకులను పోలేపల్లికి రప్పించి సీఎం పాల్గొనే బ్రహ్మోత్సవ కార్యక్రమం తంతును పూర్తి చేశారు. సీఎం ఆలయంలోకి రాకముందే ఆలయంలో ఉన్న అర్చకులు మహేష్ ను చూసి రాజకీయ నాయకులు కొందరు చిందులేశారు. మహేష్ అర్చకులను ఎవరు ఆహ్వానించారు అంటూ ఆలయ ఇన్చార్జి సీఈఓ రాజేందర్ రెడ్డిపై మండిపడ్డారు. విధిలేక సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమా లు పూర్తి అయ్యేవరకు అర్చకుడిని ఆలయ ఆఫీసులో కూర్చోపెట్టి సీఎం వెళ్లిన తర్వాత సల్లగా సాగనంపారు. ఈ విషయం సీఎం రేవంత్ రెడ్డి వెళ్లిపోయిన తర్వాత ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సర్వత్ర చర్చ జరుగుతుంది. గత 11 సంవత్సరాలుగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో ప్రతి సారీ జరిగే బ్రహ్మోత్సవాలు. నవరాత్రులు దేవి హోమాలు. ప్రతి శుక్రవారం . ప్రతినెల వచ్చే పౌర్ణమి రోజున. వీఐపీలు దర్శనానికి వచ్చే సందర్భంలో పూజాది ప్రధాన కార్యక్రమాలు అర్చకుడు మహేష్ నిర్వహిస్తారు. మిగతా రోజువారి ధూపదీప నైవేద్యాన్ని బోయ వర్గానికి చెందినవారు వంతుల వారీగా నిర్వహించడం ఇక్కడ ఆనవాహితి. అయితే పోలేపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలో ఉంది. అప్పట్లో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య ప్రస్తుతం ఆలయ కమిటీ చైర్మన్ గా జయరాం కొనసాగుతున్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఈ ఆలయం దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఇక్కడ అమ్మవారి సేవ కార్యక్రమాల కోసం అర్చకులను నియమించ లేదు. అర్చకుల ఎంపికపై రాజకీయ జోక్యం ఉన్న కారణంగా నిలిచిపోయినట్లు తెలుస్తోంది. కానీ ప్రధాన కార్యక్రమాలు నిర్వహించడానికి మాత్రం అర్చకులు మహేష్ ను దేవాదాయ శాఖ అధికారులు ఉపయోగించుకుంటున్నారు. కానీ బ్రహ్మో త్సవాల్లో ఈ అర్చకుల సేవలు అవసరంలేదని రాజకీయ రచ్చ చేయడం కోస మెరుపు... ఆలయంలో అర్చకులుగా పనిచేయడానికి తనకు అవకాశం కల్పించాలని అర్చకులు మహేష్ విజ్ఞప్తి చేశారు.



## విద్యుత్ బకాయిల వసూలుపై ప్రత్యేక ఆపరేషన్

**అబ్దుల్లాపూర్మెట్, (జనం సాక్షి):** అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని గౌరెల్లి గ్రామంలో విద్యుత్ బకాయిల వసూలుకు సంబంధించి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించబడింది. ఈ ఆపరేషన్‌ను సూపరిండెంటింగ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో చేపట్టారు. 'డి' లైన్ ఆపరేషన్ పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది విద్యుత్ బకాయిలున్న వినియోగదారుల వద్ద నుండి బకాయిలను వసూలు చేశారు. విద్యుత్ బకాయిలు ఉన్న వినియోగదారులు తక్షణమే తమ బకాయిలను చెల్లించాలని, లేనిపక్షంలో సంబంధిత సర్వీసు కనెక్షన్‌ను తొలగించాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించారు. అంతేగాక, సొంతంగా తొలగించిన సర్వీసును పునరుద్ధరించుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగదారులు తమ బకాయిలను సకాలంలో చెల్లించి విద్యుత్ సంస్థకు సహకరించాలని విజ్ఞప్తి చేయబడింది. ఈ కార్యక్రమంలో విజయవాడ ఇంజనీర్, సీనియర్ అధికారులు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సీసీఐ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తాండూరు ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** సీసీఐ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం సి.సీ.ఐ .కాంట్రాక్టర్ ఎంప్లాయ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి. శరణప్ప ఆధ్వర్యంలో సీ.సీ.ఐ. కార్మిక సమస్యలపైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో సీసీఐ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ తాండూర్ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ,మిగతా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు .గ్రాట్యూవీటి విషయం, అప్గ్రేడేషన్, పదవీ విరమణ పొందిన 80 మంది వరకు గ్రాజివిటి, భర్తను పోగొట్టుకున్న కార్మిక 20 మంది వరకు, కార్మిక కుటుంబీకుల గురించి కంపెనీ చట్టాలు యాజమాన్యం బాధ్యత పైన కంపెనీ కోడ్ అఫ్ కండక్ట్ కింద యాజమాన్యం కార్మిక సంఘ నాయకులతో చర్చ జర్పించి కార్మికుల సమస్యల పైన స్పందించాలి. రాజకీయాలకు అతీతంగా కార్మికుల పైన కార్మిక నాయకుల పైన సీ.సీ.ఐ. యాజమాన్యం దురుద్దేశంతో రాజకీయాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా గ్రాజివిటీ పదవీ విరమణ పొందిన కార్మికుల పెన్షన్ గురించి, మృతి చెందిన కార్మికుల కుటుంబీకుల గురించి చర్చారు. జీఎం,కలెక్టర్ వరకు మీరు యూనియన్ పరంగా లెటర్ రాస్తున్నారు. అదేవిధంగా పదోన్నతులు పీఎఫ్ లో తండ్రి పేరు లేని సమస్య పెన్షన్ సమస్యలు భర్తను పోగొట్టుకున్న మహిళల సమస్యలు, ఐస్ క్రీల్డ్ కార్మికులు ఈఎస్ఐ ఎలిజిబిలిటీ లేనందువలన మనకు చాలా ఇబ్బందులు అవుతున్నాయి రేపు ఎవరిది యాక్సిడెంట్ అయితే కంపెనీలో అపగాతలు జరిగితే బాదులు ఎవరు అని చెప్పడం జరిగింది ఐలీస్ కిల్డ్ వాళ్లకు మూడు లక్షల ఇన్సూరెన్స్ చేపియ్యాలంటే చెప్పడం జరిగింది. మళ్లీ డబ్ల్యూసి పాలసీ తీసుకొని వెంటనే చెప్పడం జరిగింది .కార్మిక నాయకునికి పరిస్థితులు కార్మికుల సమస్యలు ఎట్లా పరిష్కారాలు భూపాల్ సార్ గారు చెప్పడం జరిగింది రాజకీయాలు చేయకుండా కార్మికల సమస్యలు పరిష్కారం చేస్తే మంచి గుణం చెప్పడం జరిగింది. కార్మికులు ధైర్యంగా ఉండాలి ముఖ్యంగా కార్మిక నాయకులు ఆఫీస్ బేరర్లు ధైర్యంగా ఉంటే సీసీఐతో ఢిల్లీ నుంచి ఎన్ని సంవత్సరాలు మనం పని చేశాము ఢిల్లీ పిఎఫ్ లో దానికి కూడా ఒక సెటిల్మెంట్ అనేది బాధ్యత కార్మిక సంఘం పైన ఉంది అందుకు దయచేసి దీనిలో రాజకీయాలతీతంగా ఇది మన బతుకు మన కార్మికులకు బతుకు కార్మిక చట్టాలు తెలవకుండా మాట్లాడు పద్ధతి కాదు సీ.సీ ఐ.యాజమాన్యం వైట్ పేపర్ మీద గ్రాజువిటీ ఇపిస్తాము అని చెప్పి కొన్ని మంది కార్మికులతో వయట పేపర్ మీద సంతకాలు చేసుకున్న చేసుకున్నారు ఇది పద్ధతి కాదు .అంటని సీఎం సార్ కూడా చెప్పడం జరిగింది. రైల్వే నాలుగు సంవత్సరాల నుంచి పీఎఫ్ కట్టకుండా కార్మికుడు కాంట్రాక్టర్ దిగా మింగిన విషయం కూడా చెప్పిన బాండ్ పేపర్ అగ్రిమెంట్ కూడా రైల్వే గ్యాంగ్ లేబర్ ది చూపించాం అన్ని ఇన్వెస్టిగేషన్ అన్ని ఇంక్వైరీ జరుగుతాయి ఎవరు దొంగలో ఎవరు దొరలో బయటపడే పరిస్థితి అతి దగ్గరలోనే ఉంది పెద్ద తప్పు చేసి సి.సి.ఐ పడింది అందుకో మనం కార్మికులను కార్మిక నాయకులు బాధ్యతగా పనిచేస్తూ పద్ధతిగా మన హక్కులను అడుగుతూ కార్మిక సంఘానికి అన్ని విధాలుగా కొన్ని సంవత్సరాల తరబడి యూనియన్ చెంత కూడా లేదు అది కూడా కట్టాలంటది మనవి చేస్తూ.

ఈ కార్యక్రమంలో అనంతయ్య, నాగిరెడ్డి, జగదీష్ ,అనుమియా, రామ్ రెడ్డి, రాము, ఈరమ్మ,, లలిత , టి. శరణప్ప. సి.సి.ఐ. కాంట్రాక్టర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి. సి.ఐ.టి.యు,తదితరులు ఉన్నారు.



## కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి అభివృద్ధి పనులకు
# ప్రోటోకాల్ పాటించాలి

**చంపాపేట్, ఫిబ్రవరి 22 ( జనం సాక్షి) :** డివిజన్ కర్మన్ ఘాట్ లో శనివారం బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ముడుపు రాజ్ కుమార్ రెడ్డి ఎల్బీనగర్ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్ పలువురు నాయకులతో కలిసి మాట్లాడుతూ.. డివిజన్లో కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించడం సబబు కాదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి సమాచారం ఇవ్వకుండా ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించడం ను వారు తీవ్రంగా ఖండించారు. డివిజన్లో కోట్లాది రూపాయలు వెచ్చించి ఎమ్మెల్యే రహదారులు రహదారులు నాలాల,యూజీడీ నిర్మాణ పనులు చేపట్టినాడని అన్నారు. కార్పొరేటర్ మాత్రం అంతా తానే అయినట్లు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని అన్నారు. ఇకనుంచి ప్రోటోకాల్ పాటించకుండా కార్పొరేటర్ ముందుకు వెళితే తగిన గుణపాఠం చెప్పనున్నట్లు ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్ నాయకులు సదానంద రెడ్డి ఉమామహేశ్వర్ అంజిరెడ్డి రోజారెడ్డి రమాదేవి వసంత జంగయ్య ప్రభాకర్ ఆంజనేయ శేఖర్ రెడ్డి మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో 8వ తరగతి విద్యార్థి మృతి

**ఉప్పల్ ఫిబ్రవరి 22 ( జనం సాక్షి):** ఉప్పల్ పిఎస్ పరిధి న్యూ భరత్ నగర్ సాగర్ గ్రామర్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సంగారెడ్డి స్కూలు నాలుగు అంతస్తుల బిల్డింగ్ టెర్రర్ నుండి దూకి ఆత్మహత్య. బిల్డింగ్ పై నుండి విద్యార్థి పడటంతో స్థానికంగా ఉండే ప్రైవేట్ హాస్పిటల్ కి తరలింపు, అప్పటికే విద్యార్థిని మరణించినట్లు తెలిపిన వైద్యులు. హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించిన స్కూల్ యాజమాన్యం. విద్యార్థి సంగారెడ్డి, బోడుప్పల్ ద్వారకానగర్ కి చెందిన వ్యక్తి తండ్రి పేరు ధర్మారెడ్డివిద్యార్థి సంగారెడ్డి మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. స్కూల్ వద్దకు చేరుకున్న పోలీసులు, దర్యాప్తు చేస్తున్నారు. పనిచేయని సీసీటీవీ కెమెరా, పలు అనుమానాలకు దారి..



బోడుప్పల్, ద్వారాకపురి కాలనీలో ఉండే ధర్మారెడ్డి సంగీత దంపతులకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు బీటెక్ చదువుతున్నాడు. రెండో కుమారుడు సంగారెడ్డి సాగర్ గ్రామర్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాను. ఆత్మహత్య కు గల కారణాలు ఏమి ఉన్నాయి .అనే కోణం లో పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటన పైన ఎబివిపి నాయకులు స్కూల్ గేట్ ముందు బయటయించి నిరసన తెలిపారు. విద్యాశాఖ వెంటనే స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేవరకు ఓట్లు అడగం

### మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్



మోమిన్ పేట ఫిబ్రవరి 22 (జనం సాక్షి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ బహిరంగ సభలో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే వరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగమని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించినందున మోమిన్ పేట మండలంలో అన్ని గ్రామాల్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తాయని మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాద ని చేతల ప్రభుత్వమని ఆరు గ్యారెంటీ పథకాలు అమలుచేసి అక్కడ బంధిగా అమలు పరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కి దక్కుతుంది అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయదుంబి మోగించాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు.